అందరివాడు అంబేడ్కర్

- 19న విజయవాడలో 125 అడుగుల రాజ్యాంగ నిర్మాత విగ్రహావిష్కరణ
- కార్యక్రమాన్ని ఐకమత్యంగా విజయవంతం చేద్దాం
- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి పిలుపు


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, చిత్రంలో ప్రజాప్రతినిధులు

బనగానపల్లె : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అందరివాడని, ఆయన సేవలను ప్రతిఒక్కరూ గుర్తుంచుకోవాలని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సూచించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వారసత్వాన్ని స్మరించుకుంటూ విజయవాడ స్వరాజ్య మైదానంలో రూ.404 కోట్లతో నిర్మించిన 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఈ నెల 19న సీఎం జగన్ ప్రారంభించి జాతికి అంకితం చేస్తారన్నారు. పట్టణంలోని స్వగృహంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ అంబేడ్కర్ దేశ సమగ్రత, సామాజిక న్యాయం కోసం అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. అనగారిన వర్గాల అభివృద్ధికి, సమానత్వానికి ఎంతో కృషి చేశారన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలను స్మరించుకుంటూ దేశంలోనే అతిపెద్దగా నిర్మించిన అంబేడ్కర్ విగ్రహం ప్రారంభోత్సవాన్ని ఐకమత్యంగా విజయవంతం చేద్దామని పిలుపునిచ్చారు. అదే రోజు ప్రతి గ్రామంలో అంబేడ్కర్ విగ్రహానికి పాలాభిషేకం గావించాలని ఆయన కోరారు. దివంగత వైఎస్ఆర్ మాదిరిగానే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కూడా అంబేడ్కర్ సిద్ధాంతాల నుంచి స్ఫూర్తిపొంది తనదైన పాలనా సాగిస్తున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని వివరించారు. కార్యక్రమంలో బనగానపల్లె, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల మండలాల ఎంపీపీలు మానస వీణ, రమాదేవి, నాగవేణి, బనగానపల్లె, కోవెలకుంట్ల జెడ్పీటీసీలు లక్ష్మీ సుబ్బమ్మ, వెంకటలచ్చమ్మ, రాష్ట్ర షేక్ కార్పొరేషన్ డైరెక్టర్ అబ్దుల్‌ఖైర్, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ముర్తుజాబీ, మార్కెట్ యార్డు చైర్మన్ దీవెనమ్మ, వైఎస్సార్‌సీపీ ముస్లిం మైనార్టీ కార్యదర్శి అత్తార్‌జాహెద్‌హుస్సేన్, జిల్లా వైఎస్సార్‌సీపీ యువజన విభాగం ఉపాధ్యక్షుడు అంబటి రవికుమార్‌రెడ్డి, బనగానపల్లె, కోవెలకుంట్ల, కొలిమిగుండ్ల మండలాల కన్వీనర్లు జనార్దన్‌రెడ్డి, నాగార్జునరెడ్డి అంబటి గుర్విరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు డాక్టర్ మహమ్మద్‌హుస్సేన్, మహబూబ్‌వలి, ఎవరెస్టు బాబు, నీలిశ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు వాస్తవాలు మాట్లాడాలి !

ఆళ్లగడ్డలో మంగళవారం రా కదలి రా బహిరంగ సభలో మాజీ సీఎం చంద్రబాబు ఎమ్మెల్యేలపై అవాస్తవాలు మాట్లాడడం ఏ మాత్రం సమంజసం కాదని ఎమ్మెల్యే కాటసాని మండిపడ్డారు. తాము అధికారంలోకి వస్తే ఏమి చేస్తామనే విషయాన్ని ప్రజలకు వివరించకుండా సీఎం వైఎస్ జగన్, ఎమ్మెల్యేలపై అసత్యారోపణలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. బనగానపల్లె సమీపంలోని రవ్వలకొండపై ఉన్న వీరప్పయ్యస్వామి మఠం వద్ద తాను అక్రమంగా మైనింగ్ చేశానని ఏవరో రాసి స్క్రిప్టును సభలో చదివిన చంద్రబాబు వాస్తవాలు తెలుసుకోవాలని సూచించారు. టీడీపీ అధికారంలో ఉండగా మీ పార్టీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్‌రెడ్డి ఈ ప్రాంతంలో అక్రమ మైనింగ్ చేసిన విషయం ప్రజలకు తెలుసున్నారు. ఈ ప్రాంతంలో ఉన్న మోడల్ స్కూల్ కిటికీలు, తలుపులు వేసి విద్యార్థులను నిర్బంధించి పేళ్లలకు పాల్పడింది బీసీ జనార్దన్‌రెడ్డి కాదా అని నిలదీశారు. బీసీ జనార్దన్‌రెడ్డి చేసిన అక్రమ పేలుళ్ల మూలంగా బ్రహ్మంగారు రచించిన కాల జ్ఞాన గుహలో నిత్యం పారుతున్న నీరు అగిపోయ్యాయన్నారు. మాజీ ఎమ్మెల్యే బీసీకి సంబంధించి కేసీఆర్ మరియు బీసీజేఆర్ కాంట్రాక్టు సంస్థ జీఎన్ఎస్ఎస్ కాల్వలో తీసిన విలువైన ఖనిజాన్ని అక్రమంగా వారి క్రసర్ ప్లాంట్‌కు తరలించుకోలేదా అని ప్రశ్నించారు. ఈ విషయం పై విజిలెన్స్ అధికారులు విచారణ చేస్తున్న విషయం తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని సూచించారు.

12న ప్రఖ్యాత వ్యాఖ్యాత సిరాజుద్దీన్ బహిరంగ సభ

బనగానపల్లె : ప్రఖ్యాత వ్యాఖ్యాత సిరాజుద్దీన్ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదిన బహిరంగ సభ జరుగుతుందని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. బుధవారం స్థానిక స్వగృహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ధనలక్ష్మీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే ఈ బహిరంగ సభలో ముస్లిం సోదరుల పురోగతి ఎప్పుడు ఎలా అనే సామాజిక అంశాలతో పాటు ముస్లిం పురోగతిపై సిరాజుద్దీన్ ప్రసంగిస్తారన్నారు. ఏ ప్రభుత్వంలో ముస్లింలకు మేలు జరిగింది, ఏ ప్రభుత్వంలో ముస్లింలకు సంక్షేమ పథకాలు అందాయి తదితర అంశాలను ఆయన తన ఉపన్యాసంలో విరిస్తారన్నారు. సాయంత్రం 6 గంటలకు ప్రారంభమయ్యే ఈ బహిరంగ సభకు బనగానపల్లె నియోజకవర్గంలోని ముస్లిం సోదరులతో పాటు మహిళలు కూడా తరలివచ్చి విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

చౌడేశ్వరిదేవి క్యాలెండర్ల ఆవిష్కరణ


క్యాలెండర్లను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి

బనగానపల్లె రూరల్ : మండలంలోని నందవరంలో వెలసిన చౌడేశ్వరిదేవి 2024 నూతన క్యాలెండర్లను ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి బుధవారం ఆవిష్కరించారు. అలాగే ఫిబ్రవరి 10 నుంచి 14వ తేదీ వరకు ఆలయంలో నిర్వహించే మహాకుంభాషేకం ఆహ్వాన పత్రికలను ఎమ్మెల్యే విడుదల చేశారు. ఎమ్మెల్యే స్థానిక స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రామానుజన్, మాజీ ఆలయ చైర్మన్ పీఆర్ వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి విరాళం


నగదు అందజేస్తున్న దృశ్యం

కోవెలకుంట్ల: స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి కళాశాల పూర్వ విద్యార్థి శిల్పా ప్రతాప్‌రెడ్డి విరాళం అందించారు. ప్రిన్సిపాల్ మద్దిలేటి స్వామి విలేకరులతో మాట్లాడుతూ మూడు నెలల క్రితం కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం జరిగిందన్నారు. కళాశాల అభివృద్ధికి తనవంతు సాయంగా రూ. 10 లక్షలతో ఆడిటోరియం నిర్మిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ పనులు చేపట్టేందుకు అడ్వాన్స్‌గా రూ. 4లక్షలు ఇచ్చారన్నారు. కార్యక్రమంలో మేజర్ గ్రామ పంచాయతీ ఉపసర్పంచ్ జీసీఆర్ సూర్యనారాయణరెడ్డి, అధ్యాపకుడు రామలింగారెడ్డి పాల్గొన్నారు.

ఎల్ఐసీ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్యం విడనాడాలి


నిరసన తెలుపుతున్న ఎల్ఐసీ ఉద్యోగులు

డోన్ టౌన్ : ఎల్ఐసీ సంస్థ ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరిని విడనాడాలని, సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆ సంస్థ ఉద్యోగుల సంఘం జేఏసీ నాయకులు ఉస్మాన్ ఘని, రాజశేఖర్, నరహరి,కరుణాకర్ కోరారు. దేశవ్యాప్త పిలుపులో భాగంగా స్థానిక కార్యాలయం వద్ద బుధవారం ఉద్యోగులు గంట పాటు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2022 నుంచి పెంచిన వేతనాలను అందించాలని, జాతీయ పెన్షన్ స్కీంలో 10శాతం నుంచి 14 శాతంకు పెంచాలని, ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు.

వైఎస్సార్ బీమా సాయం అందజేత



రూ.10 వేలు అందజేస్తున్న నాయకులు

ప్యాపిలి: మండల పరిధిలోని బూరుగల గ్రామానికి చెందిన ఎస్ రామకృష్ణ అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో వైఎస్సార్‌బీమా తక్షణ సాయం రూ.10 వేలను వైఎస్సార్ సీపీ జిల్లా జనరల్ సెక్రెటరీ శ్యాంసుందర్ రెడ్డి చేతుల మీదుగా బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు తులసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ పంపిణీ చేయాలి

కొలిమిగుండ్ల: ఎండీయూ వాహనాల ద్వారా ఇంటింటికీ రేషన్ సరుకులు పంపిణీ చేయాలని తహసీల్దార్ దోనీ ఆల్‌ఫ్రెడ్ సూచించారు. బుధవారం కొలిమిగుండ్లలో జరుగుతున్న పంపిణీని పరిశీలించారు. కార్డుదారులతో మాట్లాడి సరుకుల పంపిణీపై ఆరా తీశారు. తహసీల్దార్ మాట్లాడుతూ ప్రభుత్వం కార్డుదారులకు అందించే అన్ని సరుకులు ఇవ్వాలన్నారు. ఆపరేటర్లు నిర్లక్ష్యం వహించకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు.

బీమా సొమ్ము అందజేత


బీమా మొత్తాన్ని అందజేస్తున్న దృశ్యం

డోన్ : కుటుంబ పెద్దను కోల్పోయిన సభ్యులకు వైఎస్ఆర్ బీమా పథకం చేయూతనందిస్తోందని 29వ వార్డు కౌన్సిలర్ మేకల విమల అన్నారు. స్థానిక 16వ సచివాయలం పరిధిలో బోయ వెంకటేష్ మృతిచెందడంతో ఆయన కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ద్వారా మంజూరైన రూ.లక్షను మృతుని భార్య లక్ష్మీదేవికి బుధవారం అందజేశారు. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ మేకల రాజు, నాయకులు మహేష్, ఎల్లేశ్వర్, తాయన్న తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం

కోవెలకుంట్ల: స్థానిక ఆర్టీసీ డిపోలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం నిర్వహించనున్నట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య తెలిపారు. డిపో పరిధిలోని రూట్లలో తిరిగే బస్సు సర్వీసులపై సూచనలు, ఫిర్యాదులు అందజేయాలన్నారు. ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు. 9959225798 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యలు తెలియజేయాలని సూచించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డోన్ టౌన్ : మండలంలోని చిన్న మల్కాపురం సబ్ స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రియల్ ఫీడర్ కింద గురువారం జాతీయ రహదారి రోడ్డు వెడల్పు పనులు జరుగుతున్నందున కరెంటు సరఫరా ఉండదని ఏఈ నాగేశ్వరరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామంతో పాటు ఇండస్ట్రియల్ ఏరియాలో మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 3గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని, సహకరించాలని కోరారు.

అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలి

బేతంచెర్ల: భారత దేశానికి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అడుగుజాడల్లో నడవాలని సిమెంట్ నగర్ సర్పంచ్ ఏస్తేరమ్మ అన్నారు. బుధవారం మండల పరిధిలోని సిమెంట్ నగర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో ఈనెల 19న విజయవాడలో 125 అడుగుల అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న సందర్భంగా సామాజిక సమత సంకల్పంలో భాగంగా అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేశారు. అనంతరం సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆశయ్య, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం


పనులు పరిశీలిస్తున్న ఎర్రబోతుల పాపిరెడ్డి

కొలిమిగుండ్ల: గ్రామాల అభివృద్ధే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీచైర్మన్ ఎర్రబోతుల పాపిరెడ్డి పేర్కొన్నారు. బుధవారం బెలుం గుహల సమీపం నుంచి బెలుం శింగవరం రోడ్డు వరకు రూ.1.25 కోట్లతో నిర్మిస్తున్న బెలుం బైపాస్ రోడ్డు పనులను 2 కి.మీ మేర కాలినడకన పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బెలుం గ్రామంలోని ప్రధాన రోడ్డులో రోజు రోజుకు వాహనాల రాక పోకలు సంఖ్య పెరిగిపోవడంతో గ్రామస్తులకు ఇబ్బందిగా మారిందన్నారు. ఎమెల్యే కాటసాని రామిరెడ్డి సహకారంతో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బైపాస్‌కు నిధులు మంజూరు చేయించామన్నారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టాక నాలుగున్నరేళ్లలో గ్రామాల్లో శాశ్వత పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ప్రతి ఊర్లో తాగునీటి సమస్య లేకుండా చేసేందుకు జల్‌జీవన్ మిషన్ పథకం కింద ఓవర్‌హెడ్ ట్యాంక్‌లు, ఇంటింటికీ కుళాయి కనెక్షన్‌లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ బాచం మహేశ్వరరెడ్డి,నాయకులు మారం శేఖర్,రామసుబ్బయ్య పాల్గొన్నారు.

నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి మంత్రి బుగ్గన కృషి


గోరుకల్లు రిజర్వాయర్ వద్ద పంపింగ్ స్టేషన్ పరిశీలిస్తున్న పొదుపు మహిళలు

బేతంచెర్ల : ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి డోన్ నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నారని నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ డైరెక్టర్ ముర్తుజావలి అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన పొదుపు మహిళలు నవనిర్మాణ యాత్రలో భాగంగా మండలంలోని గోరుమాను కొండ వద్ద రూ. 36 కోట్లతో నిర్మిస్తున్న బీసీ బాలుర రెసిడెన్సియల్ స్కూలు, కళాశాల, ఐటీఐ, ఎంఎస్ఎమ్ యూనిట్, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణ పనులను పరిశీలించారు. అనంతరం పాణ్యం మండలంలోని గోరుకల్లు రిజర్వాయర్, బుగ్గానిపల్లె తండా వద్ద నీటి శుద్ధి ట్రీట్‌మెంట్ ప్లాంట్ నిర్మాణాలను సందర్శించారు. అనంతరం కనుమ కింది కొట్టాల వద్ద రూ.2.50 కోట్లతో అభివృద్ధి చేస్తున్న బిల్ల సర్గం గృహలను సందర్శించారు. వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక మంత్రి నియోజకవర్గంలో ఇంటింటికి గోరుకల్లు రిజర్వాయర్ ద్వార రూ. 350 కోట్లతో శాశ్వత ప్రాతిపాదికన తాగునీటి అందివడానికి చర్యలు చేపట్టారన్నారు. మంత్రి బుగ్గన చేస్తున్న అభివృద్ధి పనులను ఈ సందర్భంగా పొదుపు మహిళలు కొనియాడారు. కార్యక్రమంలో పొదుపు గ్రూప్ లీడర్లు, బుక్ కీపర్లు, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వర్‌రెడ్డి, నాయకులు బాబుల్ రెడ్డి, దస్తగిరి, గూని నాగరాజు, ఎద్దులన్న గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలి


క్రీడా పరికరాలను అందజేస్తున్న ప్రజా ప్రతినిధులు


క్రీడాకారులతో గుండం సూర్య ప్రకాష్ రెడ్డి


క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న ఎంపీడీఓ శివరామయ్య


క్రీడా పోటీలను ప్రారంభిస్తున్న ఎంపీపీ చల్లా


కబడ్డీ పోటీలను ప్రారంభిస్తున్న దృశ్యం

బేతంచెర్ల: క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో ఆటలు ఆడాలని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ చలం రెడ్డి, ఉర్దూ అకాడమీ రాష్ట్ర డైరెక్టర్ ముర్తుజావలి, స్టేట్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ ఖాజా హుసేన్, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మురళీ కృష్ణ అన్నారు. బుధవారం పట్టణంలోని శేషారెడ్డి ఉన్నత పాఠశాల ఆవరణలో ఎంపీడీఓ వెంగన్న, నగర పంచాయతీ కమిషనర్ రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి ఆడుదాం- ఆంధ్రా క్రీడా పోటీలను ఎంపీపీ, నగర పంచాయతీ చైర్మన్, సీఐ ప్రియతం రెడ్డి ప్రారంభించారు. కబడ్డీ, వాలీబాల్ పోటీలను ఎంపీపీ, గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు ప్రారంభించారు. కార్యక్రమంలో సింగిల్ విండో అధ్యక్షుడు నారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకులు బాబుల్‌రెడ్డి, గూని నాగరాజు, బీరవోలు నాగేశ్వర్ రెడ్డి,వెంకిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రంగస్వామి, పీఈటీలు రంగ నాయకులు, రఘునాథ్‌రెడ్డి, వెంకట్ నాయక్, వెంకటేష్ నాయక్ పాల్గొన్నారు.

సంజామల: క్రీడలలో రాణించడం వలన క్రీడాకారులకు ఉజ్వల భవిష్యత్ ఉంటుందని వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు గుండం సూర్య ప్రకాష్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రం సంజామల ప్రభుత్వ పాఠశాలలో ఆడుదాం ఆంధ్ర మండల స్థాయి క్రీడ పోటీలను ఎంపీడీఓ నాగకుమార్, వైస్ ఎంపీపీ రాజశేఖర్ రెడ్డిలతో కలసి గుండం సూర్య ప్రకాష్ రెడ్డి ప్రారంభించారు. ముక్కమల్ల మాజీ సర్పంచ్ పోచా వెంకట్రామిరెడ్డి,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కోవెలకుంట్ల: ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా బుధవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించిన క్రికెట్ పోటీలను ఎంపీడీఓ సయ్యదున్నీసా ప్రారంభించారు. కోవెలకుంట్ల, కలుగొట్ల, బిజనవేముల, చిన్నకొప్పెర్ల గ్రామాల మధ్య క్రికెట్‌పోటీలు నిర్వహించారు. అలాగే మండలస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు హోరాహోరీగా జరిగాయి. మేజర్ గ్రామ పంచాయతీ ఈఓ గోపినాథ్, ఆయా గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

బనగానపల్లె రూరల్ : స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఆడుదాం ఆంధ్రా మండల స్థాయి ఆటల పోటీలను ఎంపీడీఓ శివరామయ్య ప్రారంభించారు. కోకో, క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, షటిల్‌బ్యాడ్మింటన్ పోటీల్లో క్రీడాకారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మండల ఇన్‌చార్జీ ఈఓఆర్డీ గురుప్రసాద్, ఈఓ ఖలీల్, ఎంఈఓ స్వరూప, పంచాయతీ కార్యదర్శి నాయక్, పీడీలు వెంకటేశ్వర్లు, హరికృష్ణ, శ్రీనివాసులు, చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

అవుకు: క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి, అత్యున్నత స్థానాలకు ఎదగాలని ఎంపీపీ చల్లా రాజశేఖర్ రెడ్డి సూచించారు. మండల కేంద్రం అవుకు జిల్లా పరిషత్ పాఠశాల మైదానంలో బుధవారం నిర్వహించిన మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలను తహసీల్దార్ పోతుల ప్రసాద్ బాబుతో కలిసి ఎంపీపీ చల్లా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రతి శిలలోనూ శిల్పం దాగి ఉన్నట్లు, ప్రతి వ్యక్తిలోనూ ప్రతిభ దాగి ఉంటుందని, వాటిని గుర్తించేందుకే ప్రభుత్వం ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్యక్రమంలో ఏఓ వెంకటేశ్వర్లు, ఈఓ అశ్విన్ కుమార్, వైస్ ఎంపీపీ తెలుగు రామప్ప తదితరులు పాల్గొన్నారు.

డోన్ : గ్రామీణ ప్రాంతాలలోని యువతలో దాగివున్న క్రీడా నైపుణ్యాన్ని వెలికితీసేందుకే సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆడదాం ఆంధ్రా ఆటల పోటీలు నిర్వహిస్తున్నారని మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్, ఎంపీపీ రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక జెడ్పీ ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో మండలస్థాయి మహిళలు, పురుషుల కబడ్డీ క్రీడా పోటీలను వారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ గెలుపు, ఓటములను ఆటగాళ్లు సమానంగా స్వీకరించాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బద్దల రాజ్‌కుమార్, కౌన్సిలర్ విమల, కోఆప్షన్ సభ్యులు పాతపేట రఫీ, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ రామచంద్రుడు, ప్రస్తుత ఉపాధ్యక్షుడు మదన్‌యాదవ్, మున్సిపల్ కమిషనర్ వెంకట్రామిరెడ్డి, ఎంపీడీఓ శ్రీనివాసులు, తహసీల్దార్ విద్యాసాగర్, ఎంఈఓ ప్రభాకర్ పాల్గొన్నారు.

మహిళల కబడ్డీ విజేత ప్యాపిలి–2

ప్యాపిలి: ఆడుదాం ఆంధ్రా మహిళల కబడ్డీ పోటీల్లో ప్యాపిలి-2 సచివాలయం జట్టు విజేతగా నిలిచింది. స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం మహిళల కబడ్డీ ఫైనల్ పోటీలు నిర్వహించారు. జెడ్పీటీసీ బోరెడ్డి శ్రీరామిరెడ్డి, తహసీల్దార్ చంద్రశేఖర్ వర్మ, ఎంపీడీఓ ఫజుల్‌రహిమాన్ పోటీలను ప్రారంభించారు. ప్యాపిలి-2, ప్యాపిలి-4 సచివాలయాల పరిధిలోని మహిళా జట్లు ఈ పోటీల్లో తలపడ్డాయి. ప్యాపిలి-2 సచివాలయం జట్టు విజేతగా నిలవగా ప్యాపిలి-4 సచివాలయం జట్టు రన్నర్‌గా నిలిచింది. విజేతగా నిలిచిన జట్టు నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో పీడీ సునీల్, పంచాయతీ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం



మందులు పంపిణీ చేస్తున్న డీఎం హెచ్ఓ


హెల్త్‌కార్డులు అందజేస్తున్న దృశ్యం

బేతంచెర్ల: ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని డీఎం హెచ్‌వో వెంకటరమణ అన్నారు. బుధవారం పట్టణంలోని ఓల్డ్ తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష హెల్త్ క్యాంప్‌ను డీఎం హెచ్ఓ వెంకటరమణ, నోడల్ ఆఫీసర్ జగదీష్ చంద్రారెడ్డి తనిఖీ చేశారు. ఈసందర్భంగా రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై ఆరాతీశారు. రోగులందరికీ బాధ్యతగా మెరుగైన వైద్య సేవలు అందించాలన్నారు. అనంతరం రోగులకు మందులను డీఎం హెచ్ఓ వెంకటరమణ పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైద్యులు తస్లీమా, ప్రియాంక, కంటి వైద్యులు రమణమూర్తి పాల్గొన్నారు.

డోన్ : అందరికీ విద్య, వైద్యం అందజేయడం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ విధానామని వైఎస్సార్‌సీపీ కౌన్సిలర్ టమటం లక్ష్మి అన్నారు. స్థానిక 9వ వార్డు చిగురుమానుపేటలోని కాలనీల్లో బుధవారం ఏర్పాటు చేసిన ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. డాక్టర్లు ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. అనంతరం హెల్త్ కార్డులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో 15వ వార్డు కౌన్సిలర్ సుకన్య, వార్డు ఇన్‌చార్జ్ శ్యాందేవా, నోడల్ అధికారి డాక్టర్ చెన్నకేశవులు, వైద్యులు డాక్టర్ షాబాజ్ హుసేన్, ఉషారాణి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యం


సంక్షేమ పథకాలు వివరిస్తున్న ఎమ్మెల్యే కాటసాని

బనగానపల్లె రూరల్ : ప్రజా సంక్షేమం, అభివృద్ధికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సమాన ప్రాధాన్యతనిస్తుందని, ఆ దిశగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం బనగానపల్లె పట్టణంలోని సచివాలయం-2 పరిధిలోని జమ్మిరెడ్డి కాలనీ, కరెంట్ ఆఫీస్ ఏరియా తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా కాలనీల్లో గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వివరించడంతోపాటు ప్రజలతో మాట్లాడి సమస్యలపై ఆరా తీశారు. ఆయా కుటుంబాలకు ప్రభుత్వం నుంచి వర్తించిన వివరాల బుక్‌లెట్‌లను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భం గా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ఎన్నికల కంటే ముందు నిర్వహించిన పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన హామీలను వంద శాతం అమలు చేశారన్నారు. సంక్షేమ పథకాల అమలులో ఎవరి సిఫారసు లేకుండానే సచివాలయ వ్యవస్థలోని ఉద్యోగులు వలంటీర్ల ద్వారా నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలోనే జమ చేయడం జరిగిందన్నారు. కరోనా సమయంలో రాష్ట్రంలో ఎలాంటి ఆదాయం లేక పోయిన ప్రజలకు ఇచ్చిన సంక్షేమ పథకాల అమలు ఏ మాత్రం ఆపలేదన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ శివరామయ్య, ఈఓ ఖాలీల్, అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్ రెడ్డి, జెడ్పీటీసీ లక్ష్మీసుబ్బమ్మ, మార్కెట్‌యార్డు చైర్మన్ దీవెన్నమ్మ, బూత్ కన్వీనర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు బొబ్బల రామ్మోహన్‌రెడ్డి, సాదుల శివ శంకర్ రెడ్డి, బొబ్బల రాజశేఖర్‌రెడ్డి, జమ్మిసుబ్బారెడ్డి చెన్నప్పరెడ్డి, గౌండ నాగరాజు, పెద్దన్న, ఆకుల జస్వంత్ రెడ్డి, జగదీశ్వర్‌రెడ్డి, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, డాక్టర్ రవికుమార్, వడ్డె వెంకటేశ్వర్లు, సురేష్, కిశోర్, జీటీ వెంకట్రామిరెడ్డి, నీలిశ్రీనివాసులు, మహబూబ్‌వలి, కలాం తదితరులు పాల్గొన్నారు.

సచివాలయాలతో సుపరిపాలన


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి

బేతంచెర్ల: సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాలు, వలంటీర్ వ్యవస్థ ఏర్పాటు చేసి సుపరిపాలన అందిస్తున్నారని ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి, జెడ్పీటీసీ శివలక్ష్మి తెలిపారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన ఎంపీడీఓ వెంగన్న ఆధ్వర్యంలో మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈసందర్భంగా అధికారులు తమ శాఖల పరిధిలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఇంటింటికీ కుళాయి కనెక్షన్‌తో పాటు ఓవర్ హెడ్ ట్యాంకులను నిర్మిస్తున్నామని, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజినీర్ రాజశేఖర్ రెడ్డి తెలిపారు. మండలంలోని 35 ప్రభుత్వ పాఠశాలలో సుమారు 4.50 కోట్లతో నాడు–నేడు పనులు జరుగుతున్నాయని ఎంఈఓ సోమశేఖర్ తెలిపారు. జగనన్న శాశ్వత భూ హక్కు– భూ రక్ష పథకం కింద భూముల రీ సర్వే జరుగుతుందని ఆర్ఐ శ్రీ దేవి తెలిపారు. పాలుట్ల రంగస్వామి ఆలయానికి మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి చొరవతో రూ. 6.50 కోట్లు మంజూరైనట్లు పంచాయతీ రాజ్ ఇంజినీర్ గణేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని సూచించారు. పార్టీలకు అతీతంగా ప్రజల సమస్యలను పరిష్కరించాలని అధికారులకు ఎంపీపీ సూచించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ శిలక్ష్మి, ఏపీఓ శేషన్న, ఆయా గ్రామాల సర్పంచ్‌లు వెంకటేశ్వర్లు, గుమ్మగాలరాజు, వెంకటలక్ష్మమ్మ, మద్దమ్మ, వైస్ ఎంపీపీలు రంగస్వామి, వెంకట సుబ్బమ్మ ఎంపీటీసీలు రామచంద్రారెడ్డి, మునేశ్వర్‌రెడ్డి, రామనాథం, శాంతి, ఇందిర, రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

సంక్రాంతికి ప్రత్యేక బస్ సర్వీసులు

కోవెలకుంట్ల: సంక్రాంతి పండుగను పురష్కరించుకుని ప్రయాణికుల సౌకర్యార్థం ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపనున్నట్లు డిపో మేనేజర్ తిరుపతయ్య తెలిపారు. హైదరాబాదు నుంచి గురువారం రెండు బస్సులు, శుక్రవారం ఐదు, శనివారం నాలుగు బస్సులు ఏర్పాటు చేశామన్నారు. అలాగే తిరుగు ప్రయాణంలో ఈ నెల 16వ తేదీన కోవెలకుంట్ల నుంచి హైదరాబాదుకు రెండు ప్రత్యేక బస్సులు నడుపనున్నట్లు డీఎం వివరించారు. ఆర్టీసీ సేవలను సద్వినియోగం చేసుకోవానలి సూచించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

అవుకు: స్థానిక శింగనపల్లె రహదారిలో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు గాయపడ్డారు. స్థానికులు, 108 సిబ్బంది తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. అవుకు పట్టణానికి చెందిన మహబూబ్ బాషా సంజామల మండలం ఆల్వకొండలోని అత్తగారింటికి మోటార్ సైకిల్‌పై వెళ్తున్నాడు. అలాగే సంగపట్నం గ్రామానికి చెందిన మునిరెడ్డి మోటార్ సైకిల్‌పై అవుకునకు వస్తుండగా మార్గమధ్యలో భారత్ గ్యాస్ గోడౌన్ వద్ద రెండు బైక్‌లు ఢీ కొన్నాయి. ఇద్దరికి రక్తగాయాలయ్యాయి. 108 అంబులెన్స్ ఈఎంటీ జనార్ధన్, పైలెట్ రాముడు... మహబూబ్ బాషాను అవుకు ప్రభుత్వ ఆసుపత్రికి, మునిరెడ్డిని నంద్యాల ఆసుపత్రికి తరలించారు.

జనరల్ నోటీసు

మా కక్షిదారుడు అయిన పి.నాగరాజు తండ్రి లేట్ పి.రామప్పనాయుడు గారు తనకు క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిలో 6వ వంతు భాగము కలదని, 6వ అడిషనల్ జిల్లా కోర్టు, కర్నూలు నందు ప్రతివాదులు అయిన (1) పి.వెంకటప్ప నాయుడు (2) పి.గౌరీ శంకర్ (3) పి.చంద్ర శేఖర్ నాయుడు (4) శ్రీమతి మల్లేశ్వరి (5) పి.సూర్యనాయుడు (6) శ్రీమతి లక్ష్మీదేవి @ రంగమ్మ (7) శ్రీమతి మనోహరి దేవి (8) శ్రీమతి పి.రంగమ్మ (9) శ్రీమతి రాజేశ్వరి గార్లపై దావా దాఖలు చేసివున్నాడు. దావా నెంబరు I.A.No. 1/2024 in O.S.No. 1/2024 సదరు దావా పెండింగ్‌లో వున్నది. కావున ప్రజలు ఎవ్వరు కూడా షెడ్యూలు దాఖలా ఆస్తిని ప్రతివాదుల నుంచి కొనరాదని, అట్లు కొన్నా చెల్లదు అని తెలియజేయుచున్నాము.

షెడ్యూలు: నంద్యాల జిల్లా, ప్యాపిలి మండల, ప్యాపిలి గ్రామానికి చెందిన భూమి వివరం:

ఐటం నెం–1:
స.నెం. 450–1ఎ2, విస్తీర్ణం: AC 2-00 Cents

ఐటం నెం–2:
స.నెం. 450–1ఎ2, విస్తీర్ణం: AC 3-20 Cents

ఐటం నెం–3:
స.నెం. 450–1ఎ2, విస్తీర్ణం: AC 5-00 Cents

మొత్తం విస్తీర్ణం AC 10-20 Cents ఈ 3 ఐటములకు ఒకే **హద్దులు: తూర్పు:** శివాలయం రస్తా, **పడమర:** దుబ్బ రవి రాములు, **ఉత్తరం:** ప్యాపిలి గ్రామస్తుల ఇల్లు, **దక్షిణం:** పరశురాము రాజు భూమి.

Syed Md.Meersha Kadri, M.Gopal Setty,
Advocates - Kurnool.
T.E.Venugopal Goud,
Advocate- Dhone. Cell: 89193 41216